# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.03-07-2018.**

## హోంగార్డ్స్ వ్యక్తిగత భీమా సదుపాయం కొరకు యాక్సిస్ బ్యాంక్‌తో కుదిరిన ఒప్పందం

విజయవాడ నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, పోలీస్ కుటుంబాల సంక్షేమ చర్యల్లో భాగంగా పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారు పలుమార్లు యాక్సిస్ బ్యాంక్ వారితో జరిపిన చర్చల వలన దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుల్లో 3వ స్థానంలో ఉన్న యాక్సిస్ బ్యాంక్ వారు సమాజంలో పోలీసు శాఖ ప్రజలకు చేస్తున్న విశిష్టమైన సేవలను గుర్తించి, పోలీసు సిబ్బందికి, బొంబె, ఢిల్లీలో పనిచేసే పోలీసుకి ఇచ్చే ప్యాకేజీ కన్నా ఎక్కువ సదుపాయాలతో ది.16.08.2017న విజయవాడ పోలీస్ శాఖకు, యాక్సిస్ బ్యాంక్ వారితో అంగీకార ఒప్పందం కుదిరింది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా విజయవాడ పోలీసుశాఖలో అమలు చేయడం జరిగింది.

ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోంగార్డ్స్ యొక్క సాధక భాధలను సహృదయంతో పరిశీలించి వారికి అనేక సదుపాయాలను ఉద్యోగస్తులతో సమానముగా కల్పించడం జరిగింది. దీనికి కొనసాగింపుగా విజయవాడ నగర పోలీసు కమీషనర్ గత సంవత్సరం విజయవాడ పోలీసులకు ప్రవేశ పెట్టిన యాక్సిస్ బ్యాంక్ వారు కల్పించిన సదుపాయలతో గౌరవ వేతనం తీసుకుంటున్న హోంగార్డ్స్ కూడా వర్తింపజేయాలని యాక్సిస్ బ్యాంక్‌తో పలు ధఫాలు చర్చలు జరిపి వారిని ఒప్పించడం జరిగింది. ఈ స్కీము ప్రకారం ప్రధానమైన ఇన్సూరెన్స్ పాలసీ కోసం హోంగార్డ్స్ ఎటువంటి ప్రీమియం చెల్లించక్కర్లెదు. ఇటువంటి సదుపాయాలు హోంగార్డులకు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా కల్పించలేదు ఇదే మొట్టమొదటిది.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు కూడా వ్యక్తిగత జీతాల ఖాతా క్రింద వివిధ రకాల సేవలను అందించేందుకు యక్సిస్ బ్యాంక్ వారిని పోలీస్ కమీషనర్ గారు ఒప్పించగా ఈ రోజు ది.03.07.2018న విజయవాడ హోంగార్డు యూనిట్ తరుపున విజయవాడ నగర పోలీస్ కమీషనర్ మరియు యాక్సిస్ బ్యాంక్ తరుపున శ్రీ వి.రామ కృష్ణ గారు సర్కిల్ హెడ్ మరియు వైస్ ప్రెసిడెంట్ యాక్సిస్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్ వారితో అంగీకార ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం జరిగింది.

**విజయవాడ నగరంలో పని చేస్తున్న హోంగార్డులకు మాత్రమే యాక్సిస్ బ్యాంక్ వారు ఇచ్చే ప్రయోజనాలు :**

1) ఉచిత వ్యక్తిగత ప్రమాద భీమా రూ.30 లక్షలు –డెబిట్ కార్డు ద్వారా (ఉగ్రవాదం, నక్సలిజం మరియు మోబ్ భీమాతో సహా)
2) ఉచిత వ్యక్తిగత శాశ్వత అంగవైకల్య భీమా రూ.30 లక్షలు
3) ఉచిత వ్యక్తిగత పాక్షిక అంగవైకల్యం భీమా రూ.30 లక్షల వరకు (భీమా నిబంధనల ప్రకారం)
4) ఉచిత విద్య భీమా భద్రత – ఒక వేళ హోంగార్డ్ సిబ్బంది దురదృష్టవశాత్తూ మరణించిన యెడల వారి (12–22 సంవత్సరముల) పిల్లలకు విద్యకు అవసరమైన ట్యూషన్ ఫీజు రూ.2 లక్షలు చెల్లించడం జరుగుతుంది. (ఉచిత వ్యక్తిగత ప్రమాద భీమా క్లెయిమ్ ఆమోదించిన తరువాత)

**(మిగతారి తరువాత పేజీలో....)**

5) ఉచిత కొనుగోలు భద్రత డెబిట్ కార్డు ద్వారా కొన్న ఎలక్ట్రానిక్ వస్తువులకు – రూ.50,000 – రూ.6 లక్షలు మరియు ఇతర సదుపాయాలు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్‌గారు యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

ఈ సందర్భంగా హోంగార్డ్సు అందరి తరుపున హోంగార్డు సంఘసభ్యులు పోలీస్ కమీషనర్ గారిని కలిసి తమ కృతజ్ఞతలు తెలిపి పై సదుపాయాలపై హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారు, లా & ఆర్డర్ 2 ఇంచార్జ్ ఏ.డి.సి.పి శ్రీ నవాబ్ జాన్ గారు, హోంగార్డు కమాండెంట్ శ్రీ ప్రకాష రావు గారు, హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ శ్రీమతి ఆర్.సిరీషా మరియు హోంగార్డు అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --